కర్నూలు | నంద్యాల
వార్త
30 ఏప్రిల్, 2023 ఆదివారం పేజీలు 4

# జగనన్నే మా భవిష్యత్తుకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన

- ప్రతిపక్ష నేత చంద్రబాబును నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు
- మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి గుమ్మనూరు జయరాం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ వైసిపి పార్టీ ఏప్రిల్ 7న రాష్ట్రవ్యాప్తంగా 15వేల సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో 7లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు,వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారన్న అంశంపై వారి అభిప్రాయాలను ప్రజామద్దతు పుస్తకంలో నమోదు చేస్తున్నారన్నారు.


2లో

# జోరు వానలో.. లోకేష్ పాదయాత్ర

- నందవరం టూ ఎమ్మిగనూరు
- ముగతి సహకార సొసైటి వద్ద సెల్ఫీ
- అడుగడునా లోకేష్‌కు ప్రజల నీరాజనం



**ఎమ్మిగనూరు,ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో 84వ రోజు పాదయాత్ర సాగింది. శనివారం నందవరం నుండి సాయంకాలం 4.30 నిమిషాలకు ప్రారంభమై ముగతి మీదుగా ఎమ్మిగనూరు పట్టణ సమీపంలోని అనంత పద్మనాభస్వామి దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన శిబిరం కు చేరుకున్నారు. నందవరం నుండి వస్తున్న సమయంలో భారీ వర్షం కురవడం జరిగింది. జోరు వానలో కూడ లోకేష్ పాదయాత్ర కొనసాగించారు. వర్షంలో తడుస్తూ ముందుకు సాగారు. ముగతి గ్రామంలో మహిళలుతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ముగతిలోని సహకార సొసైటి భవనం ను కూల్చివేసిన స్థలం వద్ద లోకేష్ సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం జాతీయ రహ దారి మీదుగా ఎమ్మిగనూరు అనంత పద్మనాభ స్వామి దేవాలయం దగ్గర ఉన్న శిభిరంకు లోకేష్ చేరుకున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మి గనూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వి.జయ నాగేశ్వర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అమరా న్థ్ రెడ్డి, ఎంఎల్సీ బీటి నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు మీనాక్షి నాయుడు, బిసి.జనార్థన్ రెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు హనుమంతరాయ చౌదరి, డోన్ టిడిపి ఇంచార్జీ ధర్మవరం సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

**- కుటుంబ సభ్యులతో గడిపిన నారా లోకేష్..!**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను వారి కుటుంబ సభ్యులు శనివారం కలిశారు. నందవరం కు లోకేష్ భార్య నారా బ్రాహ్మణి, అత్త నందమూరి వసుంధర దేవి, కుమారుడు నారా దేహన్స్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులు వచ్చి లోకేష్‌తో గడిపారు. శుక్రవారం నందవరకు చేరుకొని శనివారం సాయంకాలం 3.30నిమిషాలకు ప్రత్యేక వాహనాలలో బయలు దేరి వెళ్లిపోయారు.

## పంచాయతీ పరిధి నీటి కనెక్షన్‌లో..
# భారీగా చేతివాటాలు..!

- మున్సిపల్ కార్యాలయంలో అక్రమ వసూల్ రాజాలు..



2లో


To
The Municipal Commissioner,
Adoni Municipality,
Adoni.
Respected sir,
Subject : Requesting for additional connection.
We the Residents of Shilpa Elite Apartment Near RTC Busstand. Sir, we are writing this letter to inform you that we are facing water scarcity as there are 70 flats in our apartment, it is hard for us to manage all the needs with present connections. So, we are requesting you to provide additional HSC connection.
Thanking you sir.
Yours' faithfully,
Shilpa apartment Residents.
Date: 15-04-2023

**ఆదోని,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అవినీతిరహిత పాలన ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో అవినీతి భూతాన్ని ప్రక్షాలనచేసే దిశగా ప్రభుత్వ మానసపుత్రిక,వాలంటరీ వ్యవస్థలను ఎన్ని తీసుకొచ్చినా ప్రభుత్వ కార్యాలయంలోనే లంచం ఇవ్వడం నేరం..తీసుకోవడం నేరం..అంటూ టోల్‌ఫ్రీ నం.14400ఫిర్యాదు చేయండంటూ ఎన్ని బోర్డులు,స్టిక్కర్లు అంటించినా అధికారులకు చెవిటోడి ముందు శంఖం ఊదడం అన్నచందంగా కొందరు అవినీతి అధికారుల తీరు మాత్రం మారకపోగా ప్రభుత్వ విధివిధానాలకు తూట్లు పొడిచే దిశగా మారిందని చెప్పొచ్చు. కింది స్థాయి ఉద్యోగుల్లో కొందరు లంచం తీసుకోవడానికి భయపడుతుంటే..మరికొందరు పైస్థాయి అధికారులు హ ఇవన్నీ..షరామామూలే ఎన్ని ప్రభుత్వాలను మా సర్వీసులో చూడలేదు అంటూ దర్జాగా దందాకి దిగి కొందరు అక్రమ వసూల్ రాజాలు ఉన్నారని తెలుస్తుంది. సాదాపురం పంచాయతీలో గల శిల్పా ఎలైట్ భహుళ అంతస్తు భవనానికి అక్రమంగా నీటి కనెక్షన్ ఇచ్చారని శుక్రవారం ప్రభాతవార్తలో (పంచాయతీ పరిధిలో పురపాలక సంఘం పెత్తనం)అనే కథనం ద్వారా పాఠకులకు తెలిసిన విషయం విధితమే. ఈ అక్రమ నీటి కనెక్షన్ వ్యవహారంలో భారీగా లక్షల్లో నగదు రూపంలో చేతులు మారిందని సొంత శాఖలోనే కోడైకూస్తుండడంతో ఆ నోటా..ఈ నోటా..పడి ఒకరికి ఒకరు చెవికొరుక్కుంటూ డాలర్ల ప్రశ్నగా పుర,పంచాయతీ పరిధిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇదేకాకుండ ప్లానింగ్ విభాగం,రెవెన్యూ విభాగం మరికొన్ని విభాగాల్లో కూడా ఓ అధికారి పెత్తనం చలాయిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా దినదినాభివృద్ధి చెందుతున్నారని తెలుస్తుంది. అధికారుల వద్దకు ఈ నల్లా కనెక్షన్‌పై ఎవరిని కదిలించినా రూ.50వేలు మున్సిపాలిటీకి చలానా కట్టారు అందుకే ఇచ్చామని తెలిపారు. సరే పంచాయతీ పరిధిలో ఉన్నవారందరు కూడా రూ.50వేలు కడతారు వాళ్లకు మున్సిపాలిటీ నీళ్లు అందిస్తారా..?అంటే బిత్తర చూపులు చూసి మాకు తెలీదు..మాకు తెలీదంటూ..ఆ గుమ్మడికాయ దొంగ ఎవరనేది భయటకు చెప్పలేకపోతున్నారు. ఈ వివాదం గత రెండ్రోజులుగా పురపాలక సంఘంలో కారుచిచ్చులా అంటుకుంటుంటే పంచాయతీ పరిధిలో అక్రమంగా ఇచ్చిన నీటి కనెక్షన్‌ను తొలగించాలని పురపాలక సంఘం నుండి లోలోపల ఓ పైస్థాయి అధికారి చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వెంటనే కిందిస్థాయి ఉద్యోగులు,లైన్‌మ్యాన్ ఆగమేఘాలపై శనివారం ఉదయం 11గంటల ప్రాంతంలో కనెక్షన్ తొలగించడానికి ప్రయత్నించగా నల్లా కనెక్షన్ కొరకు అధికారులకు భారీగా చేయితడిపిన వ్యక్తులనడుమ తొలగించకూడదంటూ సుమారు అరగంటకుపైగా వాగ్వివాదం చోటుచేసుకుందని తెలిసింది. ఈ వ్యవహారంలో బల్లకింద చేయిపెట్టిన అధికారి శిల్పా ఎలైట్ వాళ్లకు చరవాణి ద్వారా సర్దిచెప్పి ప్రస్తుతం ఆ కనెక్షన్‌ను తొలగించనివ్వండి నాలుగు రోజులు ఈ వ్యవహారంపై వేడి తగ్గాక ఏదోకరోజు రాత్రికి రాత్రి మీకు మరలా నల్లా కనెక్షన్ ఇస్తామని హామీ ఇవ్వడంతో అధికారులు,అక్రమ కనెక్షన్ తీసుకునే వారి నడుమ వాగ్వివాదం సద్దుమనిగిందని సమాచారం.

# పల్లెల్లో గుభాలిస్తున్న నాటుఘాటు


2లో

- మద్యం మత్తులో జోగుతున్న గ్రామీణ యువత
- మండలకేంద్రంలోనే జోరుగా సారా వ్యాపారం
- విచ్చలవిడిగా బెల్ట్ షాపులు- చోద్యం చూస్తున్న అధికారులు

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** సిరి సంపదలతో తుల తూగాల్సిన పల్లెలు మద్యం మత్తులో జోగుతున్నాయి. చిన్నాపెద్ద అన్న తేడాలేకుండా తక్కువ ధరకు దొరికే గుడుంబా గుభాలింపులో మునిగి తేలుతున్నారు. పలితంగా గ్రామాల్లో 15సంవత్సరాల చిన్నపాటి యువతను మొదలుకొని 70ఏళ్ళ ముదుసళ్ల వరకు మద్యం మత్తుకు భానిసలై సంసారాలతో పాటు ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నారు. కొలిమిగుండ్ల మండలంలో ఇటీవల కొద్ది కాలం స్థబ్దతగా వున్న నాటు సారా వ్యాపారం కొద్ది రోజులుగా తిరిగి మళ్లీ ఊపందుకుంది. కొలిమిగుండ్ల మండలంలో సుమారు సగానికి పైగా గ్రామాల్లో నాటుసారా విక్రయాలు, బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నాయన్న విమర్శలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోనే గ్రామం చూట్టూ నాలుగు సారా కేంద్రాలు వెలిశాయంటే, మండలంలో సారా వ్యాపారం ఎంత జోరుగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. మండలంలోని వివిధ గ్రామాలలో నాటుసారా ఘాటుగా గుభాలిస్తుండడం, విచ్చల విడి బెల్టుషాపుల వలన అసాంఘీక కార్యకలాపాలు పెచ్చుమీరే ప్రమాదం వుందని పలువురు గ్రామీణ ప్రజలు అందోళన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని అంకిరెడ్డిపల్లి, కొలిమిగుండ్ల, కనకాద్రిపల్లె, పెట్నికోట, నాయినిపల్లి, మీర్జాపురం, బెలుం, బెలుంశింగవరం, కల్వటాల, నందిపాడు, అబ్దులాపురం తదితర అనేక గ్రామాల్లో సారా విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నా అడిగేవారే కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. తాగడానికి నీళ్ళు కరువైనా సారా ప్యాకెట్లకు మాత్రం కొదువలేదని పెర్కొంటున్నారు. విచ్చలవిడిగా దొరికే నాటుసారాకు భానిసలైన యువత అసాంఘీక కార్యకలాపాల వైపు మల్లుతూ పెడదోవ పడుతున్నారు. నాటుసారాను అరికట్టాల్సిన సంభంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల్లో గుడుంబా వ్యాపారం మూడు పువ్వులు అరుకాయలు అన్నచందంగా సాగుతోంది. ముఖ్యంగా అవుకు మండలంలోని కొండలమీద నెలకొన్న పల్లెల నుండి సారా దిగుమతి తగ్గినప్పటికీ, యాడికి, ప్యాపిలి మండలాల్లోని పలు గ్రామాల పరిధిలో కొండల్లో తయారు చేసి, వందలాది లీటర్లు కొలిమిగుండ్ల మండలానికి దిగుమతి అవుతున్నట్లు పలువురు పెర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామస్థులే సారా విక్రయాలు, బెల్ట్ షాపులు నిర్వహిస్తుండగా, మరికొన్ని గ్రామాల్లో ఇతర ప్రాంతాలకు చెందిన రవాణా దారులే నేరుగా గ్రామ పరిసరాల్లో విక్రయాలు సాగించి, వెళుతున్నారని పెర్కొంటున్నారు.


మోటార్‌సైకిల్స్ పై నాటుసారా తరలిస్తున్న వ్యాపారులు

## ఎక్స్‌ప్రెస్ రైలుకు..
# తప్పిన ప్రమాదం

**కోసిగి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** కుప్పగల్,కోసిగి రైల్వే స్టేషన్‌ల మధ్య వెళుతున్న చెన్నై-ముంబై ఎక్స్ ప్రెస్ రైలుకు శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. వివరాల మేరకు గుంతకల్లు జంక్షన్ నుండి ఆదోని పట్టణం మీదుగా ముంబై వెళుతున్న సమయంలో గవిగట్టు గ్రామం వద్ద భారీ ఈదురు గాలులతో వర్షం కురుస్తుండడంతో ఒక్కసారిగా ఈ రైలు ఇంజి న్‌పై చెట్టుకొమ్మలు విరిగిపడ్డాయి.అప్రమత్తమైన లో కోపైలట్ రైలును గవిగట్టు సమీపంలో నిలిపివేశాడు. ఇంజిన్‌పై అడ్డంగా విరిగిపడ్డ చెట్టుకొమ్మలను లోకో పైలట్,స్థానికులు,రైల్వే సిబ్బంది తొలగించారు.రైలు



## హత్య కేసును చేధించిన
# ఆస్పరి పోలీసులు


2లో



**ఆదోనిటౌన్, ఏప్రిల్29, ప్రభాతవార్త ;** తండ్రిని, చిన్నాయనను చంపారని, తమను కూడా చంపుతారనే ఉద్దేశ్యంతో మంగళవారం దొడగొండ క్రాస్ సమీపంలో బోయ హనుమంతును అతికిరాతకంగా నరికి చంపిన హత్య కేసును శనివారం ఆస్పరి పోలీసులు చేధించారు. ఈ మేరకు శనివారం స్థానిక డీయస్పీ కార్యాలయంలో ఐదు మంది ముద్దాయిలను, స్వాధీనం చేసుకున్న నాలుగు వేటకొడవళ్లు, మూడు మోటార్‌సైకిళ్లను చూపిస్తూ డీయస్పీ వినోద్‌కుమార్ వివరాలను వెల్లడించారు. హత్యకు గురైన బోయ హనుమంతు, ముద్దాయిలు దొడ్డ రంగస్వామి, దొడ్డ సుగ్రీవుడు, దొడ్డ మల్లికార్జున, వారి బంధువులు బోయ ధనుంజయ, బోయ రామకృష్ణలు వారి తండ్రి దొడ్డ చెన్నయ్యను గతంలో స్వగ్రామమైన కారుమంచి గ్రామంలో సారాయి అమ్మే విషయం, పొలం తగాదా విషయంలో మనస్పర్థలు, గొడవలు ఉండేవి.

# జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ అరికట్టండి

- విద్యాసంస్థల్లో విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** జిల్లాలో గంజాయి, ఇతర మారక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు ఛాంబర్ నుంచి మత్తుపదార్థాల నియంత్రణపై జూమ్ విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమణ, ఇంచార్జీ డిఆర్వో కామేశ్వర్‌రావు, విసిలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికారులు అప్పగించిన విధులు కొన్నిశాఖలు నామమాత్రంగా వ్యవహరిస్తున్నాయని అలా కాకుండా సీరియస్‌గా దృష్టిసారించి నియంత్రణకు సహకరించాలన్నారు. వ్యవసాయశాఖ, అటవీశాఖ, విద్యాశాఖ ఆరోగ్యశాఖలు మత్తు పదార్థాల నియంత్రణ అంశాలపై ఏదో చెప్పామని కాకుండా పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, కళాశాలల్లో విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో వ్యవసాయ భూముల్లో అంతర్‌పంటగా వేస్తున్న గంజాయి ఉత్పత్తులను అన్వేషించి సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలన్నారు. మందుల దుకాణాల్లో డాక్టర్ ప్రిస్క్రిషన్ లేకుండా మందులు ఇవ్వకూడదని అందుకు చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఓను ఆదేశించారు.



శ్రీశైలం, మహానంది, అహోబిలం, తదితర పుణ్యక్షేత్రాల్లో దేవస్థాన అధికారులు మత్తు పదార్థాల స్మగ్లింగ్ అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖ నుంచి రవాణా అయ్యే పార్సల్ వెహికల్స్, గూడ్స్ వెహికల్స్‌పై స్పెషల్ డ్రైవ్ పెట్టి నిఘా వేయించాలని రవాణా అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ విసి కాన ఫ్రెన్స్‌లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీఓలు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రుణాల మంజూరులో బ్యాంకర్లు
# బాధ్యతతో వ్యవహరించాలి


2లో

**కర్నూలు విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు రుణాల మంజూరులో బ్యాంకర్లు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టరు డా.జి.సృజన బ్యాంకర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశాన్ని కలెక్టరు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నిర్దేశించిన తీర్మాణాల మేరకే ప్రభుత్వ పథకాలకు రుణాలు మంజూరు చేయాలని కోరడం జరుగుతుందని వాటిని బ్యాంకర్లు తిరస్కరించే పరిస్థితి ఉండకూడదని కలెక్టరు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో మాకెంత బాధ్యత ఉందో మీకు కూడ అంతే బాధ్యత ఉందని కలెక్టరు బ్యాంకర్లనుద్దేశించి అన్నారు.

# నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసా



- పట్టణ అభివృద్ధిపై వైసీపీ, టిడిపి సభ్యుల మధ్య మాటల యుద్ధం
- నా వార్డు అభివృద్ధి చేయకపోతే రాజీనామా చేస్తా-అధికార పార్టీ కౌన్సిలర్
- కమిషనరు గారు...కౌన్సిలర్ల ఫోన్ ఎత్తరు...ప్రజల ఫోన్ ఎత్తరు



**నంద్యాల విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం కౌన్సిల్ హాల్‌లో చైర్మన్ మాబున్నిసా అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ప్రారంభం అజెండా పూర్తి కాగానే టిడిపి వైసీపీ సభ్యుల వాగ్వివాదం చోటుచేసుకుంది. ఒకానొక దశలో ఒకరిపై ఒకరు అరోపణలు,ప్రత్యారోపణలు చేసుకున్నారు. అమృతపథకంపై మేం చేశామంటూ వాగ్వివాదానికి దిగారు. మంచినీటి సమస్య పరిష్కారం అయిందని ఇక వాదన ముగించాలని కోరారు. టిడిపి కౌన్సిలర్ మాబువలి, పిచ్చికె నాగార్జున, జైనాబి, శ్రీదేవిలతో వైసీపీ కౌన్సిలర్లు వాగ్వివాదానికి దిగారు. గత కొన్ని సంవత్సరాలుగా కౌన్సిలరుగా పనిచేస్తున్నాని ఇలాంటి కౌన్సిల్‌ను నేనెప్పుడు చూడలేదని మావార్డుపై వివక్ష చూపకుండా అభివృద్ధి జరిగేలా చూడమని మున్సిపల్ చైర్మన్‌ను వేడుకుంటున్నట్లు కౌన్సిలర్ కృష్ణమోహన్ పేర్కొన్నారు. నా వార్డు అభివృద్ధి కోసం ఏవరి కాళ్ళు పట్టుకోమ న్నా పట్టుకుంటాం కానీ వార్డును అభివృద్ధి చేయండి మహాప్రభో అంటూ వేడుకున్న కృష్ణమోహన్ అభివృద్ధి జరగకపోతే కౌన్సిలర్‌గా రాజీనామా చేయమన్నా చేస్తానని పేర్కొన్నారు. డంపుయార్డు సమస్యతో పివి నగర్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు పట్టించుకోవడం లేదని కమిషనరు పలుమార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తరని సభలో 1వ వార్డు కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున అవేదన వ్యక్తం చేశారు. నంద్యాల పట్టణంలో ఏవరి చరిత్ర ఏలాంటిదో నంద్యాల పట్టణ ప్రజలందరికి తెలుసని ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలో జంపు అయ్యేది ఏవరో అందరికి తెలుసని టిడిపి కౌన్సిలర్ మాబు వలి, వైసీపీ కౌన్సిలర్ పాంషావలి ఒకరిపై ఒకరు విమర్శించుకున్నారు. బాలాజీ కాంప్లెక్స్ వార్డులో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని కౌన్సిల్ ఏర్పాటు అయి 20 నెలలు గడిచినా అభివృద్ధికి నోచుకోవడం లేదని బిల్లులు రాకపోవడం వల్ల కాంట్రాక్టర్లు పనులకు వెనకడుగు వేస్తున్నారని వాపోయారు. మ్యూటేషన్ ఫీజు మున్సిపాలిటికి కాకుండా మధ్యవర్తుల జేబుల్లోకిపోతున్నాయని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. అనంతరం కౌన్సిల్ హాల్‌లో ప్రొజెక్టర్‌పై అభివృద్ధి పనుల ప్రదర్శన నిర్వహించారు.



## దళితులకు క్షమాపణ చెప్పకపోతే కోడుమూరు నియోజకవర్గంలో లోకేష్ యాత్రను అడ్డుకుంటాం

**- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె జెరదొడ్డి సుధాకర్**

**కర్నూలు రూరల్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దళితులందరికి లోకేష్ క్షమాపణ కోరిన తర్వాతనే యువగళం పాదయాత్రను చేయాలని లేకపోతే కోడుమూరు నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రను ఒక దళిత ఎమ్మెల్యేగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన నేతగా అడుకుఉని తీరుతామని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె జెరదొడ్డి సుధాకర్ అన్నారు. శనివారం స్టాంటనపురంలోని కార్యాలయం నందు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులంటే చంద్రబాబుకు,లోకేష్‌కు చిన్నచూపని గతంలో కూడా చంద్రబాబు దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అన్నారని,తండ్రి వారసత్వం పునికి పుచ్చుకున్న లోకేష్ అదేవిధంగా దళితులు ఏం పీకారని దళిత కులాన్ని కించపరిచే విధంగా ఆయన మాట్లాడడం దళితుల పట్ల వారికి ఉన్న ద్వేషం కనిపిస్తుందన్నారు. తెదేపా ప్రభుత్వంలో ఎమ్మెల్యే కానీ,మంత్రి కానీ ధైర్యంగా ప్రజల ముందుకు రాలేకపోయారన్నారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా 90శాతం ప్రజలు సంతృప్తితో ఉన్నారని వైసిపి ఎమ్మెల్యేలుగా మేము ఏ గ్రామానికి వెళ్లిన ఏ కార్యక్రమానికి వెళ్లినా ఆఖరికి తెలుగుదేశం మహిళలు కూడా మమ్మల్ని పూలదండలతో హారతులతో సంతోషంగా ఆహ్వానిస్తున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను,మంత్రులు అందరిని ప్రజల ఇంటి దగ్గరకి పంపించే సాహసం చేయలేదని ఇకమీదట కూడా ఎవరు చేయబోరని కేవలం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడికే ఇది సాధ్యమన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన కుటుంబాల ఖాతాల్లోకి డబ్బునేరుగా జమవుతుందని దీనిలో ఎక్కడ అవినీతి,పైరవీలు,పక్షపాతం, రాజకీయం కానీ చూడడం లేదని కేవలం కుటుంబానికి సంక్షేమ పథకం పొందే అర్హత ఉందా..లేదా..అని వాలంటరీలు,సచివాలయ సిబ్బంది పరిశీలించి సంక్షేమ పథకాలు నేరుగా అందచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 1లక్ష35వేల పట్టాలు ఒకేసారి పంపిణీ చేసిన ముఖ్యమంత్రి దేశంలో ఇంతవరకు ఎవరూ లేరన్నారు. యాత్రలు,పాదయాత్రలు ప్రజాస్వామ్య దేశంలో ఏ రాజకీయ పార్టీలైనా ఏ రాజకీయ నాయకులైన స్వేచ్ఛగా చేయొచ్చని అది వారి హక్కు అని దానికి మేము మా పార్టీ వ్యతిరేకులం కాదన్నారు. కేవలం దళిత కులాన్ని



కించపరిచే విధంగా మాట్లాడడం, దళిత కులాన్ని తక్కువ చేసి మాట్లాడడం,దళితులుగా పుట్టడం తప్పు అని మాట్లాడడం చంద్రబాబు,లోకేష్‌లకు మంచిది కాదని ఇప్పుడైనా కళ్లు తెరుచుకుని దళిత జాతికి క్షమాపణలు చెప్పాలని ఆ తర్వాతనే పాదయాత్ర చేయాలని లేనిపక్షంలో అడ్డుకుంటానని, వారి నాయకులతో బెదిరింపులకు పాల్పడినా లేదా పోలీసు బలగం ఉపయోగించుకున్నా తాను మాత్రం దళితులకు క్షమాపణ చెప్పేంతవరకు యాత్రను అడ్డుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల వైస్ ఎంపిపి నెహెమ్యా,వెంకటేశ్వరరెడ్డి,సి బెళగల్ గిరిజోన్,కార్పొరేటర్ సాంబశివరావు,లాయర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## "పల్లెల్లో గుభాలిస్తున్న నాటుఘాటు .."

**(మొదటి పేజీ తరువాయి)** సంబంధిత అధికారులకు అన్ని విషయాలు తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా గతంలో నాటుసారా రవాణకు కొలిమిగుండ్ల పోలీసులు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించారన్న కారణంతో కొందరు పోలీసులను ఉన్నతాధికారులు బదిలీ చేసిన సంఘటనలు కూడా వున్నాయి.

**విచ్చలవిడిగా బెల్ట్ షాపులు:-** మండలంలోని పెట్నికోట, అబ్దులాపురం, కనకాద్రిపల్లె, తిమ్మనాయినిపేట తదితర గ్రామాల్లో బెల్ట్ షాపులు బహిరంగంగానే కొనసాగుతున్న పట్టించుకునే వారే లేరన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అబ్దులాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ముందే బెల్ట్ షాపులు నిర్వహిస్తూ, తాగుబోతులు వీరంగం చేస్తున్నా పట్టించుకోక పోవడాన్ని గ్రామస్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అసలే మద్యం రేట్లు పెరిగి జోబులు ఖాళీ చేసుకుంటున్న మందుబాబులు, బెల్ట్ షాపుల్లో మరింత అధిక ధరకు మద్యం కొనలేక కష్టార్జితం మొత్తం తాగడానికే వినియోగిస్తున్నారని మహిళలు వాపోతున్నారు. పట్టపగలే నాటుసారా రవాణా కొనసాగుతున్నా పట్టించుకోక పోవడాన్ని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులైన జోక్యం చేసుకొని నాటుసారా, బెల్ట్ షాపుల నియంత్రణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జగనన్నే మా భవిష్యత్తుకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన

**(మొదటి పేజీ తరువాయి)** జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైననాటి నుంచి నేటి వరకు 1.45కోట్ల కుటుంబాలు పాల్గొనగా సిఎం జగనన్న పాలనకు మద్దతుగా 1.1కోట్లకు పైగా మిస్డ్‌కాల్స్ వచ్చాయన్నారు. రాష్ట్రంలో మొత్తం 1.45కోట్ల కుటుంబాలను సందర్శించడంలో వైసిపి పార్టీ నాయకులు సైనికుల్లా కష్టపడ్డారన్నారు. ఆలూరు నియోజకవర్గ పరిధిలో దాదాపు 86వేలు ఇళ్లకు పైగా జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వేను కవర్ చేయడం జరిగిందన్నారు. నవరత్నాల హామీలను దాదాపు 98శాతం సిఎం జగన్ నాయకత్వంలో పూర్తయిందన్నారు. వైసిపి ప్రతిష్టాత్మకంగా ఈ మెగా సర్వే మరియు క్షేత్రస్థాయి పర్యటనల తర్వాత ఏపి ప్రజలు,వారి పిల్లల భవిష్యత్తు కోసం విశ్వసించే ఏకైక వ్యక్తి సిఎం జగన్ అని పేర్కొన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల మద్దతు సిఎం జగనన్నకు ఉందని ఈ సర్వే ద్వారా తేటతెల్లమైందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడును నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు,ఎంపిపిలు,ఎంపిటిసి సభ్యులు,సొసైటీ చైర్మన్లు,సర్పంచ్‌లు,పార్టీ మండల కన్వినర్లు,సచివాలయ కన్వినర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పరిధి నీటి కనెక్షన్‌లో.. భారీగా చేతివాటాలు..!

**(మొదటి పేజీ తరువాయి)** పంచాయతీ పరిధిలో అక్రమ నీటి కనెక్షన్ ఇచ్చి వ్యవహారం బయటపడేసరికి కనెక్షన్ తొలగించేసి చేయి దులుపుకుంటే సమస్య తీరిపోయిందా..?ఈ అక్రమ వ్యవహారం చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు ఎక్కడా..?మరలా రాత్రికి రాత్రి ఆ కనెక్షన్ ఇవ్వలేరా..?పురపాలక సంఘంలో ఇంతటి అవినీతికి పాల్పడిన అధికారులు ఎవరు..?ఆదోనిలో సబ్ కలెక్టర్ తిష్ట వేసి కూర్చున్నా కనీస కదలిక లేదా..?కనీసం ఈ అక్రమ వ్యవహారంలో చేయితడుపుకున్న అధికారులను బయటకు లాగి విచారణ జరిపి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని చట్టం ముందు అందరూ సమానమే అంటూ పుర,పంచాయతీ ప్రజల్లో జిల్లా అధికారులైన వ్యవస్థల పట్ల అధికారులు చిత్తశుద్ధితో ఉన్నారంటూ నిరూపించుకోవాలని ప్రజలు,ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## రుణాల మంజూరులో బ్యాంకర్లు బాధ్యతతో వ్యవహారించాలి

**(మొదటి పేజీ తరువాయి)** .క్షేత్రస్థాయిలో రుణాల మంజూరులో బ్రాంచ్ మేనేజర్లకు అదేశాలు ఇవ్వాలని బా ్యంకు కంట్రోలింగ్ అధికారులకు కలెక్ట్రరు సూచించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్షభీమా యోజన పథకాలకు అర్హులైన లబ్దిదారుల గుర్తింపులో గ్రామ, మండల స్థాయి అధికారులు సహకారం అందించేలా తగిన అదేశాలు ఇవ్వాలని ఎల్‌డిఎం వెంకటనారాయణ కలెక్టరును కోరారు. కలెక్టరు స్పందిస్తు గ్రామ, మండలస్థాయి అధికారుల నుంచి తగిన సహకారం అందించాలని జడ్పీ సిఇఒ, డిఆర్‌డిఏ పిడిలను అదేశించారు. ఈరెండు పథకాలు స్యాచురేషన్ పద్దతిలో ఉన్నందున టార్గెట్ అయిపోయిందని దరఖాస్తులు తిరస్కరించవద్దని ఎన్ని దరఖాస్తులు వస్తే అన్ని తీసుకోవాలని కలెక్టరు బ్యాంకర్ ్లను అదేశించారు. జగనన్నతోడుకు సంబంధించి జిల్లాలో 39 శాతం మాత్రమే రుణాలు మంజూరు చేశారని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా 104 శాతం మంజూరు చేస్తే మన జిల్లాలో మాత్రం చాల తక్కువ మందికి మాత్రమే రుణాలు మంజూరు అయ్యాయన్నారు. టిడ్కో ఇళ్ళకు రుణాలు మంజూరులో కూ ఎస్‌బిఐ, ఎపీజిబి, యూనియన్ బా ్యంకులు వెనకబడి ఉన్నాయన్నారు. సమావేశంలో ఎల్డిఎం వెంకటనారాయణ, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ సిఇఒ నాసరరెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును చేధించిన ఆస్పరి పోలీసులు

**(మొదటి పేజీ తరువాయి)** 2008 మార్చి నెలలో హత్యకు గురైన బోయ హనుమంతు వారి అన్నదమ్ములు ముద్దాయిల తండ్రి అయిన దొడ్ల చెన్నయ్యను కారుమంచి గ్రామంలో అతికిరాతకంగా చంపారని తెలిపారు. అప్పటి నుంచి బోయ హనుమంతుతో పాటు వారి అన్నదమ్ములు గ్రామంలో వదిలి వేరే గ్రామానికి వలసవెళ్లారని తెలిపారు. ముద్దాయిల చిన్నాన్న అయిన చిన్నపోతప్పను ఐదు మంది ముద్దాయిలకు సహకరిస్తున్నాడని తెలుసుకుని 2010లో బోయ హనుమంతు, వారి అన్నదమ్ములు కలిసి చిన్నపోతప్పను చంపారని చెప్పారు. దీంతో తండ్రి, చిన్నాన్నను చంపారని కక్ష్య పెంచుకున్న పై ఐదు మంది ముద్దాయిలు ఎలాగైనా బోయ హనుమంతును చంపాలని 2011లో దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన కొన్ని అనివార్య కారణాల వల్ల చంపకుండా తిరిగి వచ్చారని తెలిపారు. 2023 మార్చి నెలలో గద్దెరాళ్ల మారెమ్మవ్వ జాతరలో హత్యకు గురైన బోయ హనుమంతు ముద్దాయిలను తాగి వీరిని కూడా తినేస్తే పని అయిపోతుందని అనుకుంటూ హెచ్చరిస్తూ ముందుకెళ్లాడన్నారు. తమను కూడా బోయ హనుమంతు చంపుతాడేమోనని మనసులో పెట్టుకొని ఈనెల ఈ ఐదు మంది ముద్దాయిలు ఈనెల 25వ తేదీన ఆస్పరి మండలం దొడగొండ క్రాసీసమీపంలో వేటకొడవళ్లతో నరికి బండరాయితో మోదీ అతికిరాతకంగా చంపారని చెప్పారు. హత్యకు గురైన బోయ హనుమంతు బావమరిది బోయ గోవిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం 5 మంది ముద్దాయిలను వెంగళాయదొడ్డి గ్రామ సమీపంలో ఏరుకొన గుట్ట వద్ద ఆదోని తాలూకా, ఆలూరు ఇన్‌చార్జి సీఐ మహేశ్వర్‌రెడ్డి, ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది విరుపాక్షి, విజయ్‌కుమార్, సోమన్న, ఆంజనేయులు ఐదు మంది ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నున్న వేటకొడవళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈమేరకు డీయస్పీ సీఐ, ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు.

## గోనెగండ్ల గ్రామ మేజర్ పంచాయతీలోని వాటర్ ఫ్లాంట్‌ను ప్రారంభించాలి

**గోనెగండ్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** గోనెగండ్ల గ్రామ మేజర్ పంచాయతీ పరిధిలోని వాటర్ ఫ్లాంట్‌ను వెంటనే ప్రారంభించాలని బీజేపీ గోనెగండ్ల మండల అధ్యక్షులు సుధనాయుడు శనివారం కోరారు.భారతీయ జనతా పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జి కే ఆర్ మురహరిరెడ్డి ఆదేశాల మేరకు వాటర్ ఫ్లాంట్‌ను ప్రారంభించాలని వారు ఈకార్యక్రమం చెపట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుధనాయుడు మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు రెండు రూపాయలకే మంచి నీటిని అందించాలని వారు కోరారు.ప్రజా సొమ్ము ప్రజలకు ఉపయోగపడకుండా దుర్వినియోగం అవుతుందని అన్నారు. ప్రజలకు వేసవి కష్టాలు తీర్చాలని కోరారు.వాటర్ ఫ్లాంట్‌ను ప్రైవేట్ వ్యక్తి ఇవ్వకుండా పంచాయతీ సంబందించిన వ్యక్తి ఇవ్వాలని వారు కోరారు.రూ.5 లేదా రూ.10 కాకుండా రూ.2రూపాయలకే మంచి నీటిని అందించాలని కోరారు.అనంతరం సమస్యలతో కుడిన వినతి పత్రాన్ని ఇంచార్జి ఎంపీడీవో నాగేష్‌కు అందజేశారు.ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఓబులేష్‌నాయుడు,ఓ బి సి మండల అధ్యక్షులు విక్రమ్‌నాయుడు,దస్తగిరి రామకృష్ణ,యుగంధర్,బీజేవైఎం మండల అధ్యక్షులు నరేంద్రగౌడ్,ధనరాజ్ నాయుడు,పులికొండ,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా.!

**ఎమ్మిగనూరు క్రైం, ఏ ప్రిల్ 29 ప్రభాతవార్త:** విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటర్ ఫలితాలు ఎప్పుడెప్పుడు విదులైవుతాయా అని ఎదురు చూసిన వారికి ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పై చేయిగా నిలిచింది. గత ఏడాది కంటే ఈ ఏడాది కూడ బాలకలు ఇంటర్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించి భళా అనిపించుకున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన శ్రీనిధి అనే బాలిక మాచాని సోమప్ప పాఠశాల నందు చదివి అనంతరం ఇంటర్ ఫలితాల్లో 925 మార్కులు సాధించి పలువురిచే ప్రశంసలు పొందింది. శ్రీనిధి తండ్రి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ చాలి చాలని వేతనంతో కూతురును చదివించి ఉన్నత స్థాయిలో చూడాలనే లక్ష్యం నెరవేరింది. శ్రీనిధి ఎన్‌సిసిలో మెడల్స్ సాధించి, ఎన్ఎంఎంఎస్ మిరిట్ సాధించి, నీట్ లక్ష్యం అని చెప్పింది. చదువులు బాగ చదివితే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని చెప్పడం జరిగింది.

## హత్య కేసులో నిందితులు అరెస్టు కెవి మహేష్ కర్నూలు డిఎస్పీ



**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,29, ప్రభాతవార్త :-**కర్నూలు నగరంలోని 32వ వార్డు ముజఫర్ నగర్‌లో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు కర్నూలు డిఎస్పీ కెవి మహేష్ పేర్కొన్నారు.శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు పాత్రికేయుల సమావేశంలో డిఎస్పీ వివరాలు వెల్లడించారు. కర్నూలు నాలుగవ పట్టణ పోలీసు స్టేషన్ రిధి ముజఫర్‌లో ఈ నెల 16వ తేదిన సెల్ ఫోన్ విషయంలో బ్రహ్మాజీ రాజశేఖర్ గోడవపడడం జరిగిందని అన్నారు.ఆ విషయం సంబంధించి అదే రోజు బ్రహ్మాజీ చాట్ల కార్తిక్ బన్ని (19) అను వ్యక్తితో అదే వీధికి చెందిన షేక్ ఫారూక్(24)కాసిపోగు రాజశేఖర్ పందు (24)అను ఇద్దరు వ్యక్తులు మాదిగ ఎల్లమ్మ బజ్జిల అంగడి వద్ద తగాదా పడి కార్తిక్ ను కులం పేరుతో దూషించి కొట్టి పక్కనే ఉన్న బజ్జిలు కోట్టులో బజ్జి వేసేందుకు పెన్నంలో సిద్ధంగా మరుగుతున్న నూనేను పెన్నంతో సహా కార్తిక్ పై వేయడం జరిగింది అని పేర్కొన్నారు.దీంతో కార్తిక్ కు ఒళ్ళంతా నూనే డి బొబ్బలు లేచి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 26వ తేదిన మృతి చెందినట్లు చెప్పారు.కార్తిక్ తల్లి మహేశ్వరికి ఊడా ఎడమ చేయిపై నూనే పడి బొబ్బలు అయ్యాయి.కార్తిక్ తల్లి మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగ పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి నిర్వహించిన దర్యాప్తు మేరకు చెన్నమ్మ సర్కిల్ వద్ద కేసులో ముద్దాయిలు షేక్ ఫారూక్ కాసిపోగు రాజశేఖర్ పందులన అరెస్ట్ చేసి వారిని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్ కిషోర్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో మొదటిస్థానం - చల్లా శ్రీలక్ష్మి



**అవుకు,ఏప్రిల్29,ప్రభాతవార్త:** జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో రాష్ట్రంలోనే బనగానపల్లె నియోజకవర్గం మొదటిస్థానంలో నిలిచిందని అవుకు మండల జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి తెలిపారు.మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచేందుకు కృషిచేసిన నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో బనగానపల్లె నియోజకవర్గం మూడవ స్థానం నుండి మొదటిస్థానంలో కొనసాగుతుందని ఇందుకు కృషిచేసిన అందరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వచ్చే ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె తెలియజేశారు.వైఎస్సార్‌సీపీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గం జిల్లాలోనే మొదటిగా చేపట్టడం జరుగుతుందని అందుకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.జగనన ్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి లబ్ది చేకూర్చడం జరుగుతుందని రాజకీయాలకు,కులాలకు, మతాలకు అతీతంగా అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## వచ్చేది జగనన్న ప్రభంజనం



**డోన్, ఏప్రియల్ 29, ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతంతో రానున్నది జగనన్న ప్రభంజనం అన్నది తేలిపోయిందని డోన్ నియోజకవర్గ వైకాపా నేతలు స్పష్టంచేసారు. డోన్ నియోజకవర్గ పరిశీలకులు కోన మురళీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన డోన్ నియోజకవర్గ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం సక్సెస్‌మీట్‌కు మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు ముఖ్యఅతిథిగా ఎంపిపి రాజశేఖర్, జడ్పీటిసి రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ ఛైర్మన్ రామచంద్రుడు, బేతంచెర్ల సురేంద్రనాథ్‌రెడ్డి, ప్యాపిలి మెట్టు వెంకటేశ్వరరెడ్డి, పట్టణ పార్టీ నాయకులు కురుకుంద హరిప్రకాష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జాకీర్ హుస్సేన్ తదితరులు హాజరై సక్సెస్‌మీట్‌గురించి మాట్లాడారు. 60శాతం ప్రజలనుంచి కార్యక్రమానికి మిస్డ్‌కాల్ రూపంలో స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో ప్యాపిలి బోరా మల్లికార్జున, డోన్ పట్టణానికి చెందిన దస్తగిరి, వైకాపా యూత్ లీడర్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**అవుకు,ఏప్రిల్29,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని రైతులు,మండలంలోని ఓబుళాపురం,చెర్లోపల్లె గ్రామాల రైతుల నష్టపోయిన పంట పొలాలను నంద్యాల ప్రాంతీయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల బృందం పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి,అవుకు మండల ఏవో ప్రసాదరావుల ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు వరి పొలాలను పరిశీలించడం జరిగింది.ఈ శాస్త్రవేత్తల బృందంలో ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్,రమాదేవి,చైతన్య మరియు కోవెలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా విఘ్నేశ్వరరెడ్డి శాస్త్రవేత్తలను వరి పైరు ప్రస్తుత దశను పరిశీలించి కోతకు వచ్చే సమయాన్ని అంచనావేసి ఆయన తెలియజేశారు.అదే విధంగా వరిలో చీడపీడలను గమనించడం జరిగిందని ఆయన తెలియజేశారు.రైతుల నుండి అన్ని వివరాలను సేకరించామని దీనికి సంబంధించిన పూర్తి నివేదికను త్వరలో ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి,అవుకు మండల వ్యవసాయాధికారి ఈ.ప్రసాదరావు,కోవెలకుంట్ల మండల వ్యవసాయాధికారి నిరంజన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు విరిగిన మునగ చెట్లు

**గోనెగండ్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** గాజులదిన్నె గ్రామ సమీపంలో కౌలురైతు చల్ల నాగిరెడ్డి సాగు చేసిన మునగ చెట్లు భారీ గాలులకు నేలకొరిగాయి. చేతికొచ్చిన మునగ చెట్లు భారీ గాలులకు మునగ చెట్లు మొత్తం నెల మట్టం అయ్యాయిని కౌలురైతు చల్ల నాగిరెడ్డి శనివారం తెలిపారు.గాజులదినె ్న గ్రామ సమీపంలో ఉన్న పొలాని ఆయన కౌలుకు తీసుకొని పంటలు వేస్తుంటారు.చల్ల నాగిరెడ్డి ఐదు ఎకరాల భూమిని కౌలుకు రూ.2లక్షలకు తీసుకొని సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మునగ పంటకు దాదాపు రూ.5లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు.అయితే పంట చెత్తికి వచ్చే సమయంలో భారీ గాలులు రావడంతో మునగ చెట్లు నేలకు వరిగాయిని ఆయన తెలిపారు.ప్రభుత్వం కౌలు రైతును వెంటనే అందుకోవాలని గ్రామస్థులు,కౌలురైతు చల్ల నాగిరెడ్డి కోరారు.

## కిందిస్థాయి ఉద్యోగులను వేధిస్తున్న ఆర్డీఓ

**పత్తికొండ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** ఆర్డీఓ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులతో అవినీతి మయమవుతున్నదని,ప్రైవేటు వ్యక్తులతో హవా నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. లా ్యండ్ రికార్డ్స్ అటెండర్ గేటు కాపలా అనధికార వ్యక్తులదే హవా నడుస్తుందని మండిపడుతున్నారు. ఆర్డీఓ,తహశీల్దార్ కార్యాలయాల్లో అధికార పార్టీ నాయకులు మాత్రమే గేట్లు ఓపెన్ చేసి వాహనాలను లోపలికి తీసుకుంటున్నారు. ఆర్డీఓ,తహశీల్దార్ కార్యాలయాలకు వైసిపి కార్యాలయం పేరు పెట్టుకుంటే మంచిదని పలువురు అంటున్నారు. అధికార పార్టీకి సంబంధించిన వారికి మాత్రమే పనులు చేస్తున్నారు తప్ప సామాన్య ప్రజలను మాత్రం కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ల్యాండ్స్ రికార్డు అటెండర్‌గా పనిచేసే నాగేంద్రను కావాలనే గేటు వాచ్‌మెన్‌గా డ్యూటీ వేశారని విలేకర్ల ముందు వాపోయాడు. ఔట్‌సోర్సింగ్,పార్ట్‌టైం చేసే ఉద్యోగులతో లావాదేవీలు నడపవచ్చని గేటు దగ్గర రెగ్యులర్ ఉద్యోగులకు డ్యూటీలు వేసి కించపరుస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులందరు తుగ్గలి,మద్దికెర,దేవనకొండ,ఆస్పరి,క్రిష్ణగిరి,చిప్పగిరి,ఆలూరు తదితర మండలాల నుండి వస్తున్నారు వీరిని కించపరిచే విదంగా ఆర్డీఓ వ్యవహరిస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తోటి ఉద్యోగులు,ప్రజలు కోరుతున్నారు.

## విజయదుర్గాదేవి జాతర మహోత్సవంలో భక్తులు పాల్గొనండి

**మంత్రాలయం,ఏప్రిల్ 29,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం,రచ్చుమర్రి గ్రామాల మధ్య వెలసిన శ్రీ దుర్గాదేవి(మారెమ్మ) జాతర మహోత్సవంలో భక్తులందరూ పాల్గొనాలని రచ్చుమర్రి గ్రామపెద్దలు శనివారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మే నెల 5వ తారీఖున(శుక్రవారం) ఈ జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ మహోత్సవంలో భాగంగా ఉదయం నుండే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గంగపూజ,పంచామృతాభిషేకం, ఆకుపూజ,కుంకుమార్చన,మంగళ హారతి తదితర పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.శ్రీ సూక్త,దుర్గాసూక్త,దేవీసూక్త పూర్వక హోమము,మహా నైవేద్యము,మహా మంగళ హారతి సాయంత్రం ప్రభావళి ఉత్సవము,తీర్థ ప్రసాద వినియోగము తదితర పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదిస్తున్నట్లు వెల్లడించారు.ఈ జాతర మహోత్సవం మాధవరం,రచ్చుమర్రి గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఎవరైనా ఆసక్తి గలవారు ఈ జాతర మహోత్సవంలో తిను భండారాలు,గాజులు,కూల్‌డ్రింక్‌ల దుకాణాలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.కాబట్టి శ్రీ దు ర్గాదేవి జాతర మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆకాక్షించారు.

## కప్పట్రాళ్లలో గుడ్‌మార్నింగ్ జనసేన

**దేవనకొండ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో గుడ్‌మార్నింగ్ జనసేన పేరుతో ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించారు. కప్పట్రాళ్ల గ్రామంలో బురదపేటలో డ్రైనేజీ లేక మురుగునీటి మధ్యన కాపురాలు చేస్తున్నామని కాలనీవాసులు వెంకప్పతో వాపోయారు. అలాగే గ్రామంలో జొల్లు కాలనీలో తాగడానికి నీరు రాక నెలరోజులు కావస్తున్నా పట్టించుకునే నాయకుడే లేడని కాలనీమహిళ వెంకప్పకు తమ ఆవేదనను వినిపించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధిలో జీరోగా ఉన్నాయని,గ్రామాలు అభివృద్ధి జరగాలంటే రానున్న రోజుల్లో జనసేన పార్టీని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మక్బుల్,ఆంథోని,నందు, బడిశావలి, షేక్షావలి, ఇస్మాయిల్,కౌలుట్ల,హబ్బాస్,చందు, కృష్ణ,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొద్దిపాటి వర్షానికే రైల్వే అండర్ బ్రిడ్జిలో పాడైపోయిన రోడ్డు

**తుగ్గలి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని రైల్వే అండర్ బ్రిడ్జిలో తారు రోడ్డు కొద్దిపాటి వర్షానికే బ్రిడ్జిలో నీరు చేరి అండర్ బ్రిడ్జిలో నీరు ఎటూపోక నూతనంగా వేసిన రోడ్డు పాడైపోయింది. ఇటీవల కాలంలో సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. అయినప్పటికీ నిర్మాణపు పనులు చేపట్టి పట్టుమని పదిరోజులు కాకముందే రోడ్డు పాడైపోవడంతో గ్రామస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం తారురోడ్డు నిర్మాణ పనులు చేసిన కొద్దికాలం వ్యవధిలోనే అండర్ బ్రిడ్జిలో రోడ్డు పాడైపోవడంతో నాణ్యత లేకుండ రోడ్డు నిర్మాణం చేశారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. రాబోయే రోజుల్లో కురిసే వర్షాలకు అండర్ బ్రిడ్జిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని కావున సంబంధిత అధికారులు గమనించి రాకపోకలకు అంతరాయం కలుగకుండ రైల్వే అండర్ బ్రిడ్జిలో తారు రోడ్డును కాకుండ సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామస్తులు,ప్రయాణికులు కోరుతున్నారు.

## ఉపాధి పనులను తక్షణమే ప్రారంభించాలి

**ఆదోని రూరల్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చాగి గ్రామ పంచాయతీ పరిధిలో తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె లింగన్న డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ చాగి పంచాయతీలో ఉపాధి కల్పించకుండ ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే ఉపాధి పనులు కల్పించాలన్నారు. పనులు చేయడానికి సిద్దంగా ఉన్నా పనులు కల్పించడం లేదని కూలీలు తెలిపారన్నారు. గ్రామంలో వివిధ కారణాలతో ఉపాధి పనులు చేపట్టకుండ నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. ఈ విషయంలో ఏపిఒ,ఎంపిడిఒలు చొరవ తీసుకుని వెంటనే గ్రామంలో పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఉపాధి కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

## పోటాపోటీగా వాహనాల వేలం

**హాలహర్వి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్వి పోలీస్‌స్టేషన్‌లో శనివారం వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు,హాలహర్వి ఎస్ఐ విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈ వేలంలో హాలహర్వి, చిప్పగిరి,ఆలూరు స్టేషన్లకు సంబంధించిన వాహనాలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంలో దాదాపు 20వాహనాలకు వేలం నిర్వహించగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వేలంలో పాల్గొని వాహనాలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్య,పోలీసులు గోవర్ధన్,అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే... నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

**– మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య**

**కౌతాళం, ఏప్రిల్29, ప్రభాతవార్త ;** మంత్రాలయం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య హెచ్చరించారు. శనివారం రోజు తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉలిగయ్య మాట్లాడారు. మంత్రాలయం షాడో ఎమ్మెల్యేగా పేరుపొందిన వారు మా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురించి ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. వీకుఉ రాజకీయ భిక్ష పెట్టిందే తెలుగుదేశం పార్టీ అని, అలాంటి కన్నతల్లి టీడీపీ పార్టీని విమర్శించడానికి మా నాయకుడు చంద్రబాబునాయుడిని విమర్శించడానికి మీకు ఏం హక్కు ఉందన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో టీడీపీ పార్టీ తరపున మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. బీసీలకు టీడీపీ టికెట్ కేటాయిస్తారని మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న బీసీలంతా ఒకే తాటిపై వచ్చి వీకుఉ ఓటమి రుచి చూసి ఆతమన్నారు. ఆ రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గోతులదొడ్డి లక్కే గోవిందు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చూడి రోహిత్, హాల్వి కురువ నాగేష్, వెంకోబా, నాగరాజు, మణి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## అందరికి పనులు కల్పించి రూ 272 కూలీ వర్ధింప చేయాలి-పిడి

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** వేసవి కాలం అరంభము అయినందున అందరికి 100 రోజులు పనులు కల్పించి రోజుకు రూ 272 కూలీ వర్ధింప చేయాలని ఉపాది పిడ ఇరామచంద్రారెడ్డి చెప్పారు. శనివారము కోవెలకుంట్ల మండల పరిషత్ కార్యాలయం కోవెలకుంట్ల దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, సంజామల మండలాలకు సంబందించిన ఉపాది సిబ్బందితో పిడి రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ప్రస్తుతము వేసవి అరంభము అయిందని చెప్పారు. పొలాల్లో పనులు లేక పోవడముతో కూలీలు వలస పోయే అకాశము ఉందని వారు అలా కాకుండా ఉన్నగ్రామంలో బ్రతుకు బండిని సాగదీయడానికి ఉపాది సిబ్బంది పనులు చూపించాలని అదేశాలు జారీ చేశారు అలాగే ప్రతి కూలీకి రూ 272 కూలీ పడే విదముగా పనులు చూపించాలని చెప్పారు.అలాగే ఇంకా సంపూర్తిగా ఉన్న కుంటలతో పాటు రైతులకు ఉపయోగపడే పనులను చేపట్టాలని చెప్పారు.అలాగే పండ్ల తోటల పెంపకము ప్రోత్సహించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఏపిడి సాంబశివారు ఎపిఒలు, ఫీల్డుఅసిసె ంట్, టెక్నికల్ అసిస్టెంట్ జయబారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగస్వామి దర్మకర్తత్వం మళ్లి సింగారెడ్డి వంశస్తులకే?

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** పాండురంగస్వామి దేవాలయ దర్మకర్త అంటే టకీమని గుర్తుకు వచ్చేది సింగారెడ్డి చిన్ననాగిరెడ్డి అయన పాండురంగ స్వామి దర్మకర్త ఏకంగా 35 సంవత్సరా పాటు పని చేశారు అనంతరము అయన స్థానము వచ్చిన వారితో ఎలాంటి అబివృద్ధి జరుగ లేదనే వాదన ఉంది. దీనితో నేటినుండి పాందుర ంగస్వామి బ్రహ్మోత్సవాలు జరుగు తున్నవేళ దేవాలయ కమిటి ఒక తీర్మాణము చేసి యంయల్ఎకు కూడ పంపినట్లు సమాచారము అందులో బాగంగా సింగారెడ్డి గారి రాంభూపాల్‌రెడ్డి దర్మకర్తగా ప్రతిపాదించినట్లు సమాచారము. ఈ పేరును శాసన సభ్యులు కూడా అంగీకారము చెప్పిటన్లు సమాచారము నేటి నుండి జరిగే తిరునాల్ల కూడా సింగారెడ్డి రాంభూపాల్‌రెడ్డి చేతుల మీదుగా జరుపడానికి అంతా అంగీకరించనట్లు తెలిసింది.అయితే ఇంకా దేవాదాయ కమీషనరు నుండి అనవుమతి రాలేదు. మొత్తం మీద సింగారెడ్డి వంశస్తుల చేతికి ఇస్తే పాండురంగస్వామి దేవాలయం అబివృద్ధి చెందుతుందనే ఏకీబావముతో రాంభూపాల్‌రెడ్డిని దర్మకర్తగా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.నేటి ఉత్సవాలు కూడా అయన సారద్యములో జరుగనునట్లు సమాచారము అయనకు పాండురంగ స్వామి అశీస్సులు కలుగాలని మనం అశిద్దాం

## ఇళ్లు నిర్మాణము చేపట్టక పోతే పట్టారద్దు చేస్తాం

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** పేదల ఇల్ల నిర్మాణము కోసం ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి పొలాలు కొనుగోలు చేసి వాటిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేసి ఇల్లు నిర్మించుకోమంటే నిర్లక్ష్యం వస్తే వాటిన రద్దు చేస్తామని యంపిడిఒ, మహమ్మద్‌దౌలా,తహశీలుదారు పుష్పకుమారిహెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు శనివారమను హౌసింగ్ దినముగా ప్రకటించుకున్నారు.అందులో బాగంగా మండల టీం శనివారము కోవెలకుంట్ల మండల పరిదిలోని కలుగొట్ల, గుల్లదుర్తి గ్రామాల్లో పర్యటించారు. కలుగొట్లలో నిర్మాణము ఉన్న ఇళ్లను చెక్ చేశారు. అలాగే గుల్లదుర్తి లేఔట్ స్థలాలను పరిశీలించారు. వెంటనే ఇళ్ల నిర్మాణముప్రారంబించక పోతే పట్టాలను రద్దు చేస్తామని హెచ్చరించారు.

## విపరీతంగా వీచిన ఈదురు కాలులకు కూలిన చెట్లు

**పగిడ్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల పరిదిలోని వివిధగ్రామాలలో శనివారం తెల్లవారుజామున భారీవర్షం కురిసింది. రైతులు పంటనూర్పిడిచేసి ఆరబెట్టిన మొక్కజొన్న, వరిపంటలు తడిసిపోయాయి.దీంతో వారు విచారం వ్యకం చేస్తు న్నారు. మూల్లేనక్కపైతాటికాయ పద్ద చందంగా తయారైందనీ రైతులు పేర్కొన్నారు. దీంతో పాటు విపరీతంగా వీచిన ఈదురుగాలులకు చెట్లు నేలకూలాయి.కొన్నిచోట్లు రోడ్డుపై కూలిపడటంతో ద్విచక్రవాహనం దారులకు, బాటసారులకు అంతరాయం ఏర్పడింది. బాదనమ్మ బావిరైస్‌మిల్ సమీపంలో రోడ్డుపై ఈదురు గాలులకు చెట్టు నేలకూలిపడింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్పందించి రోడ్డుపై కూలిపడిన చెట్టును తొలగించడంతో బాటసారులు ఊపిరిపీల్చుకున్నారు. రాకపోకలు యధాతథంగా కొనసాగాయి.

## ప్రభుత్వ పాఠశాలలో ఆస్తులను ధ్వంసంచేస్తే కఠిన చర్యలు -ముచ్చుమర్రి ఎస్ఐ

**పగిడ్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని వివిధ పాఠశాలల ఆవరణంలో పోకిరీలు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించినా, చేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు. శనివారం ముచ్చుమర్రి ఎస్ఐ మాట్లాడుతూ పాఠశాలల ఆవరణంలో మధ్య పానం చేయడం, ధూమపానం చేయడం వంటి కార్యక్రమాలకు పాల్పడటం మంచిదికాదన్నారు. ఆటపాటలో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చర్యలు తప్పవన్నారు. బడి మనది భాద్యత మనమందరిదన్నారు. మన పాఠశాలలను మనమే కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైనా వుందనీ ముచ్చుమర్రి ఎస్ఐ నాగాజ్జున అన్నారు.

## రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై చిత్తశుద్ధితో పోరాడాలి

**వెల్దుర్తి,ఏప్రిల్29,ప్రభాతవార్త :** రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై ఇప్పటికైనా చి త్తశుద్ధితో పోరాడాలని రాయలసీమ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక అధ్యక్షులు,హెల్పింగ్‌హ్యాండ్స్ యూత్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు వి.యం హరిసింహనాయుడు పిలుపునిచ్చారు.స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకోసం పోరాడని సీమ నాయకులు రాయలసీమ చరిత్రలో చరిత్ర హీనులుగా మిగిలి పోతారని ఏద్దేవా చేశారు.1938వ సంవత్సరం నుంచే ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర ఉద్యమం ఉందని ఆనాటి నుంచి నేటివరకు ప్రతిసారి కొందరు స్వార్థ రాజకీయ నాయకుల ప్రయోజనాల కోసం రాయలసీమ రాష్ట్రంగా ఏర్పడి ఎంతో అభివృద్ధి చెందాల్సిన రాయలసీమను సర్వనాశనం చేశారన్నారు.ఇప్పటికైనా రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.కోటిన్నర జనాభా రాయలసీమలో ఉన్నారని రాష్ట్రాల పరంగా కేరళ,త్రిపురల కంటే పెద్దదని, రాయలసీమ చిన్న రాష్ట్రం కాదన్నారు.రాయలసీమ భారతదేశంలోనే మంచి రాష్ట్రం అవుతుందన్నారు.రాయలసీమలోని నాయకులు ఒక్కొక్కరు ఒక నినాదంతో ముందుకు రావడంతో రాయలసీమకు మేలు కంటే కీడు ఎక్కువ జరుగుతుందన్నారు.రాయలసీమకు సాగు,త్రాగునీరు మొదలుకొని ఉద్యోగాల కేటాయింపు వరకు అన్ని విషయాల్లో ఘోరమైన అన్యాయం జరుగుతుందన్నారు.ఈ విషయాలన్నీ నాయకులు విస్మరించరాదని రాయలసీమ ప్రజల బాగుకై నాయకులందరి నినాదం రాయలసీమ రాష్ట్ర సాధననే కావాలని కోరారు.నాయకుల మాటలకు అతి విలువ ఇవ్వడం రాయలసీమ సాంస్కృతిలో ఒక భాగమని,ఎంతో మంది నాయకులను ఇక్కడి ప్రజలు దేవుళ్లలాగా తమ గుండెల్లో పెట్టుకొని పూజించడం రాయలసీమ ప్రజల నైజం అన్నారు.దేవుళ్లలా పూజింపబడుతున్న సీమ నాయకులే సీమ ద్రోహులుగా మారడం ఎంతవరకు న్యాయమని అందుకే రాయలసీమ రాష్ట్ర సాధనకోసం నాయకులంతా ఇకనైనా పోరాడాలని ప్రజాసంఘాలన్నీ కోరుకుంటున్నాయన్నారు.రాయలసీమ రాష్ట్రం కోసం ఎక్కువ మంది ఎదురుచూసు ్తన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.చిన్నరాష్ట్రాలను ఏర్పాటుచేయడం బిజెపి మ్యానిఫెస్టో అని ఒకప్పుడు ప్రకటించుకుని ఒక ఓటు రెండు రాష్ట్రాల నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకొని రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించి అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజాసంఘాలు,ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇకనైనా రాయలసీమకు న్యాయం చేయాలని కోరారు.రాయలసీమకు న్యాయం చేయక పోతే ప్రజాసంఘాల ఐక్యవేదికతో ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీలతో కలిసి రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై ఉద్యమరుపానికి సిద్ధం అవుతామని ఆయన ప్రకటించారు.

## స్పందించని తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసిన దళితులు

**మిడుతూరు, ఏప్రిల్29, ప్రభాతవార్త ;** గత నాలుగు రోజులుగా దళితులకు ఇచ్చిన పట్టాలకు భూములు చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో శనివారం కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివ నాగరాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కారయదర్శి పకీరుసాహెబ్ మాట్లాడుతూ మండలకేంద్రంలో 45 దళిత బీసీ కుటుంబాలకు చెందిన భూ పంపిణీలో భాగంగా పట్టా పాసు పుస్తకాలు ఇవ్వడం జరిగిందని, ఈ పట్టా పాసు పుస్తకాల ద్వారా సొసైటీలో రుణాలు, సబ్సిడీ విత్తనాలు, బ్యాంకు లోను తీసుకోవడం జరిగిందన్నారు. దళితులకు బీసీలకు ఇచ్చిన పట్టాలకు భూములు చూపాలని అనేక రూపాల్లో ఆందోళనలు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం వస్తారే తప్పా ఇంత ఆందోళన చేస్తున్నా ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా దీక్షల వద్దకు వచ్చి మీకు మేము అండగా ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎవరూ హామీ ఇవ్వలేదన్నారు. ఓట్ల కోసం మమ్మల్ని ఉపయోగించుకుంటున్నారు తప్పా మమ్మల్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి పేద దళితులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు ఇచ్చిన పట్టాలకు భూములు చూపించాలని ఆర్డీఓకు, శాసనసభ్యులు తోగురు ఆర్థర్‌కి, జిల్లా కలెక్టర్, జేసీలకు వినతి పత్రాలు ఇచ్చినా దళితులమైన మా పట్ల వివక్ష చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేయడంతో బయట చెట్ల కింద సిబ్బంది విధులు నిర్వహించారు. తహసీల్దార్ జేసీతో చర్చలు జరిపి హామీ ఇస్తానన్నారు. హామీ ఇచ్చేంతవరకు ఆందోళన కొనసాగుతుందని వారు హెచ్చరించారు. అనంతరం ఎస్ఐ మారుతిశంకర్, డిప్యూటీ తహసీల్దార్ రమణమ్మ కలిసి ఆర్డీఓకు తహసీల్దార్‌కు ఫోనన ద్వారా మాట్లాడి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఓబులేష్, సంపంగి వెంకటేశ్వర్లు, దళితులు శుజ్ఞానం, తిరుపతయ్య, జయరాముడు, యేసన్న, చంద్ర, ఆదిలక్ష్మి, వెంకటమ్మ, దేవమ్మ, మద్దమ్మ, జీమ్మ, ప్రకాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా.!



**ఎమ్మిగనూరు క్రైం, ఏ ప్రిల్ 29 ప్రభాతవార్త:** విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటర్ ఫలితాలు ఎప్పుడెప్పుడు విదులైవుతాయా అని ఎదురు చూసిన వారికి ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పై చేయిగా నిలిచింది. గత ఏడాది కంటే ఈ ఏడాది కూడ బాలకలు ఇంటర్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించి భళా అనిపించుకున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన శ్రీనిధి అనే బాలిక మాచాని సోమప్ప పాఠశాల నందు చదివి అనంతరం ఇంటర్ ఫలితాల్లో 925 మార్కులు సాధించి పలువురిచే ప్రశంసలు పొందింది. శ్రీనిధి తండ్రి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ చాలి చాలని వేతనంతో కూతురును చదివించి ఉన్నత స్థాయిలో చూడాలనే లక్ష్యం నెరవేరింది. శ్రీనిధి ఎన్‌సిసిలో మెడల్స్ సాధించి, ఎన్ఎంఎంఎస్ మిరిట్ సాధించి, నీట్ లక్ష్యం అని చెప్పింది. చదువులు బాగ చదివితే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని చెప్పడం జరిగింది.

## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** ఏపి మార్క్‌ఫెడ్ సంస్థ ద్వారా రైతులు పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయనున్నట్లు వ్యవసాయాధికారి వరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధరతో పంటను అమ్ముకోవడానికి సంబంధిత రైతుభరోసా కేంద్రాల వద్దకు వెళితే రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపడతామన్నారు. రిజిస్టర్ అయిన రైతుల వద్ద నుండి ఏపి మార్క్ ఫెడ్ సంస్థ వారు క్వింటాలుకు రూ.1962లు మద్దతు ధరతో కొనుగోలు చేస్తారని తెలిపారు. అలాగే రైతుభరోసా పథకంలో తమ పేర్లు నమోదు చేసుకోబోయే రైతులు మే నెల 3వ తేదీలోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతుభరోసా లబ్దిదారులు ఎవరైనా చనిపోతే వారి కుటుంబీకులు ఈ పథకానికి అర్హులు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఏపీ ఫార్మసిస్టు సర్వసభ్య సమావేశం

**కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు జిల్లా ఫార్మసిస్టులకు తెలియజేయడం ఏమనగా కర్నూలు జిల్లా ఫార్మసిస్టు అసోసియేషన్ జిల్లా సర్వసభ్యసమావేశం 30-04-2023న ఆదివారం ఉదయం 10 గంటలకు ఆర్ఎఫ్‌పిటిసి(ఎఫ్) 2వ అంతస్తు డిఎంఅండ్‌హెచ్ఓ ఆఫీసు కాపౌండ్ కర్నూలు నందు నిర్వహించడం జరుగుతుంది సభ్యులందరు సమావేశం నందు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**మంత్రాలయం,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జయరాం నాయుడు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు కోసిగి మండలం దొడ్డి బెళగల్ గ్రామానికి చెందిన కనిగిరి నర్సిరెడ్డి,ఆస్పరి మండలం చిన్నహోతూరు గ్రామానికి చెందిన ఓడే స ంజప్ప,ఆదోని పట్టణానికి చెందిన బోయ రాముడు,పరమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన రమేష్ నాయక్ అనే వ్యక్తులు కర్ణాటక నుండి చెక్‌పోస్ట్ మీదుగా మద్యాన్ని తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు చెప్పారు.వీరివద్ద నుండి 16 బ్యాగ్ ఫైపర్ విస్కీ టెట్రా పాకెట్లు,643 ఒరిజినల్ ఛాయిస్ విస్కీ టెట్రా పాకెట్లు,48 కింగ్‌ఫిషర్ టిన్‌బీర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.వీటివిలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.50,000 ఉంటుందన్నారు.ఈ నలుగురిలో రమేష్ నాయక్ అనేవ్యక్తి పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.వీరు వాడిన స్కూటర్‌ను సీజ్‌చేసి నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.వీరివెంట ఎస్ఐ సోమశేఖర్‌రావు, చంద్రమోహన్,హెడ్ కానిస్టేబుల్స్ గోపాల్,లింగప్రసాద్,చంద్రమౌళి,కానిస్టేబుల్స్ నరసింహారెడ్డి,రాధమ్మ,ప్రకాష్,షరీఫ్,అయ్యన్న తదితరులు ఉన్నారు.

## కౌలు వేలం నిర్వహిస్తున్న దేవాదాయశాఖ అధికారులు

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** మండలంలోని ఇంజేడు గ్రామంలో నిర్వహించిన దేవాదాయభూముల కౌలు వేలంలో రూ.5వేలు ఆదాయం పెరిగిందని దేవాదాయశాఖ ఇఓ చంద్రుడు తెలిపారు. శనివారం ఇంజేడు గ్రామంలో ఆగస్తీశ్వర, భోగేశ్వర, వెంకటేశ్వరస్వాముల వారికి చెందిన 54 ఎకరాల భూమిని కౌలువేలం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది రూ.2.60 లక్షలు కౌలు వేలం పలకగా, ఈఏడాది రూ.2.65 లక్షలు పలికిందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హరిచంద్రారెడ్డి, సిబ్బంది వేణుకుమార్, వెంకటనర్సు రైతులు పాల్గొన్నారు.

## 'వేవి సెలవుల్లో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి'

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** పాఠశాలలకు సోమ వారం నుండి వేసవి సెలవులు ప్రారంభం అవుతున్నందున పిల్లలను వేసవి సెలవుల్లో జాగ్రత్తగా చూసుకోవాలని కొలిమిగుండ్ల మండలకేంద్రంలోని ఏస్సీ పాఠశాల హెచ్ఎం ఎం.సుంకన్న పెర్కొన్నారు. శనివారం పాఠశాలలో తలిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. వేసవి సెలవుత్తో విద్యార్థులు ఆట, పాటలు, ఆతలకు వెళ్లే అవకాశం వున్నందున, ప్రమాదాలకు గురి కాకుండా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్ఎం సుంకన్న సూచించారు. చదువుపై కూడా కొంతమేర శ్రద్ధ పెట్టేలా వారిని ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయులు నారాయణరెడ్డి క్రిష్ణవేణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విడతల వారిగా బ్యాంకు ఖాతాల్లో అసరా డబ్బులు

**శిరివెళ్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రవేశపెట్టిన అసరా పథకం కింద బ్యాంకు ఖాతాల్లో విడతల వారిగా డబ్బులు జమ అవుతాయని ఏరియా కో-ఆర్డినేటర్ దానం తెలిపారు. అసరా డబ్బులు ఖాతాల్లో పడలేదని జాప్యం జరుగుతుందని బ్యాంకుల వద్దకు పదే పదే వెళ్లి నిరుత్సాహంతో తిరిగి వెళ్తున్న మహిళలపై ఆయన శనివారం స్పందిచారు. ఈసందర్భంగా శిరివెళ్ల మండలంలో ఇప్పటి వరకు 275 పైగా పొదుపుగ్రూపులకు వైయస్ఆర్ ఆసరా పథకం కింద మహిళల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయన్నారు. మిగిలిన పొదుపు సంఘాలకు సైతం త్వరలో జమ అవుతాయన్నారు.అలాగే వైకెపిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై కూడ విచారణచేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఏరియా కో-ఆర్డినేటర్ తెలిపారు.

## తిక్కారెడ్డి అసత్యాలు చెప్పడం మానుకోవాలి

-వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే అభివృద్ధి పనులు

-వైసిపి యువజన నాయకులు విఖ్యాత్‌రెడ్డి



**కల్లుదేవకుంట(మంత్రాలయం),ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజ కవర్గ టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అసత్యాలు చెప్పడంమానుకోవాలని కల్లుదేవకుంట వైసిపి యువజన నాయకులు కె.విఖ్యాత్‌రెడ్డి అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా కల్లుదేవకుంట గ్రామం మీదుగా నందవరం మండలం ఇబ్రహీంపురం గ్రామానికి పాదయాత్రగా వెళుతున్న సమయంలో టిడిపి ప్రభుత్వం హయాంలో కల్లుదేవకుంట గ్రామంలో సుమారు రూ.2 కోట్లతో సిసి రోడ్లు నిర్మించామని ప్రజలకు అసత్యాలు చెప్పినట్లు తెలిపారు.మీరు కేవలం రూ.రూ.20 లక్షల పనిమాత్రమే చేశారన్నారు.మిగిలిన రూ.1.80 కోట్లు ఎవరు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని కోరారు.నారా లోకేష్ మెప్పుకోసం అబద్దాలు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రస్తుతం ప్రభుత్వం ఆధర్యంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వం హయాంలో ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ప్రత్యేక చొరవతో రూ.35 లక్షలతో సిసి రోడ్లు వేసినట్లు వెల్లడించారు.గ్రామంలో రూ.21.08 లక్షలతో ఆర్‌బికే కేంద్రం,రూ.40 లక్షలతో నూతన సచివాలయ నిర్మాణాలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.గ్రామానికి తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలెయజేశారు.కాబట్టి ఇప్పటికైనా తిక్కారెడ్డి అసత్యాలు చెప్పడం మానుకోవాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజప్ప,హరిజన సుధాకర్,రాగన్న,బసయ్య,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడప-గడపకు మన ప్రభుత్వం

:-వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి

**చిలకలడోణ(మంత్రాలయం),ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడవరోజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా సిసి రోడ్డు,డ్రైనేజీ కాలువలు నిర్మించాలని ప్రదీప్‌రెడ్డి దృష్టికి తీసుకవచ్చారు.త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రదీప్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,వెంకటరెడ్డి, సొసైటీ సిఈఓ వెంకటేష్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్తవేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**వెల్దుర్తి,ఏప్రిల్29,ప్రభాతవార్త :** రోడ్డుపై చెత్తవేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ముత్యాల శైలజ అన్నారు.స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఆమె మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాది పోగు సుంకన్న,వెంకటనాయుడు,జి.యస్.ఆరిఫ్‌లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధి లోని యూనియన్ బ్యాంక్ దగ్గర సమీర్‌రెడ్డి కాంప్లెక్స్‌లోని చెత్తను నడిరోడ్డుపై వేయడం జరిగిందన్నారు.చెత్త వేయడంతో వాహనా రాకపోకలు,పాదచారులు,ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు.ఇదే విషయాన్ని సర్పంచ్ శైలజ వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డికి లెటర్ అందించింది.ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఎస్సైను కోరింది.

## నానో డిఏపి ద్రవ ఎరువు రైతులకు ఉపయోగం

**నంద్యాల విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** రైతులకు అధిక దిగుబడి ఉత్పాదకతను, ఆదాయాన్ని పెంచే మార్గాలను అందించే ప్రయత్నంలో ఇఫ్‌కో ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటి నానో డిఏపి లిక్విడ్ ఎరువును కేంద్ర హోమం త్రి అమిత్‌షా అవిష్కరించారు. భారతదేశంలోని నానో డిఏపి ఎరువుల ఉత్పత్తి కోసం ఇఫ్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఒక సాంప్రదాయ డిఏపి కంటే తక్కువ ధరకు లిక్విడ్ లభించడం రైతులకుఎంతో ఉపయోగకరమని చైర్మన్ దీలీప్ సంఘాని ఎండి డా.యుఎస్ అవస్థి పేర్కొన్నారు. డిఏపి ఎరువు బస్తా రూ.1350లు అయితే ఒక బాటిల్ నానో డిఏపీ లిక్విడ్ కేవలం రూ.600లకే రైతులకు అందుబాటులోకి వస్తుందన్నారు. భూమి, నీరు. వాయి కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ లిక్విడ్ తయారుచేశామన్నారు. అధిక దిగుబడులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

## ఎస్‌సి సుబ్బారెడ్డి మాతృమూర్తిని పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్,ఏప్రిల్29,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కరెంట్ ఆఫీస్ దగ్గర నివాసముండే ఎస్.సి సుబ్బారెడ్డి మాతృమూర్తి గత పది రోజుల క్రితం కిందపడి కాలికి గాయం అవ్వడంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శనివారం వారి నివాసం వద్దకు వెళ్లి ఆమె పరామర్శించారు.అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆమె త్వరగా కోలుకోవాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు.

## జిల్లాలో 28 పాఠశాలలు ప్రధానమంత్రి రైజింగ్ పథకానికి ఎంపిక

**నంద్యాల విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలో 28 పిఎం శ్రీ ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకానికి ఎంపిక కాబడినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. శనివారం ఈ 28 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బడ్జెట్ మరియు కాస్టింగ్ షీట్ ఏవిధంగా అప్లోడ్‌చేయాలని అనే అంశాలపై మోడల్ స్కూల్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మన జిల్లా నుంచి 69 స్కూల్స్ ప్రపోజల్‌పంపగా వాటిలో 28 పాఠశాలలు ఎంపికయ్యాయన్నారు. ఈస్కూల్స్‌కు వచ్చే నిధులతో స్కూల్స్‌లో మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు నూతన విద్యావిధానం బోధనతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించబడతాయన్నారు. చక్కని విద్యను అందించే విద్యార్థుల కోసం సిబ్బంది, అధ్యాపకులు వారి శ్రేయస్సుకోసం సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అసిస్టెంటు అధికారులు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## పట్టణంలో బిజెపి మరోక్కసారి మోడీ సర్కార్ అనే నినాదంతో కార్యక్రమం

**నంద్యాల హౌస్పటల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేందుకు దేశవ్యాప్తంగా బిజెపి అధ్వర్యంలో మరోక్కసారి మోదీ సర్కార్ అనే నినాదంతో ప్రతి పల్లెలో కార్యక్రమాలు చేపట్టేందుకు రంగం సిద్ధమయినట్లు పట్టణ బిజెపి అధ్యక్షులు ఫిరంగి బ్రహ్మయ్య అచారి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతివార్డులోను ప్రతి నియోజకవర్గంలోను, ఈవాల్‌పెయింటింగ్‌తో ప్రచారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నంద్యాల అసెంబ్లీ పరిధిలో రూ.5 లక్షలతో ప్రతిఇంటికి, ప్రతివీధికి, ప్రతి కార్యకర్తకు బిజెపి నినాదంచేరే విధంగా వాల్‌పోస్టర్‌లను ఏర్పాటు చేశామన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల కోసం దేశ సంక్షేమం కోసం ఎన్నో నూతన పథకాలు చేపట్టి ప్రజాభిమానాన్ని చూరగొంది అన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిన బిజెపి నాయకులు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా అధ్వర్యంలో సాగిందన్నారు. 2024 ఎన్నికల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్రంలోకూడ బిజెపి జెండా ఎగురవేస్తుందని తెలిపారు. క్రిందిస్థాయి కార్యకర్తలను, నాయకులను సమాయత్తం చేసుకొని బిజెపి పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో కూడ బిజెపి జెండాను ఎగురవేసేందుకు కలిసి కట్టుగా కృషిచేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో బిజెపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ఘంటసాల సంగీత విభావరి కార్యక్రమం జయప్రదం చేయాలి

**ఆదోని రూరల్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** నేడు జరిగే ఘంటసాల సంగీత విభావరి కార్యక్రమం జయప్రదం చేయాలని ఘంటసాల సప్తస్వరాల కళా సమితి గౌరవ అధ్యక్షులు టి ఆంజనేయులు,అధ్యక్షులు నీలకంఠప్ప,ప్రధాన కార్యదర్శి బసవరాజులు పిలుపునిచ్చారు. శనివారం వారు మాట్లాడుతూ ఘంటసాల సప్త కళా సమితి ఆదోని వారిచే ఘంటసాల సంగీత విభావరి ప్రముఖ గాయకులు సర్వ సామ్రాట్ డాక్టర్ శరత్చంద్ర హైదరాబాద్ మరియు వారిమిత్ర బృందంతో స్థానిక రెడ్డి కళ్యాణ మండపం రైల్వేస్టేషన్ రోడ్డు నందు 6వ వార్షికోత్సవం జరుగునని తెలిపారు. కావున ప్రజలు,కళాకారులు, కళాభిమానులు,కళా పోషకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

:- కోతిరాళ్ల,దూదేకొండ సచివాలయాలను తనిఖీ చేసిన పంచాయతీ ఆఫీసర్

**పత్తికొండ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగులు సమయపాలన తప్పక పాటించాలని మండల అభివృద్ధి అధికారి మరియు డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ శ్రీకాంత్‌చౌదరి అన్నారు. శనివారం మండల పరిధిలోని కోతిరాళ్ల,దూదేకొండ గ్రామ సచివాలయాలను ఎంపిడిఓ పార్థసారథితో కలిసి డివిజనల్ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయంలో సేవలు,హాజరు పట్టి,మూవ్‌మెంట్ రిజిస్టర్ చెక్ చేశారు. మరియు ఎస్‌డిజి సర్వే కాన్సిస్టెంట్ రిథం యాప్‌లో ఏమైనా పెండింగ్ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సచివాలయం స్టాఫ్ సమయపాలన పాటించాలని పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పల్లెదొడ్డిలో మా నమ్మకం నువ్వే జగనన్న

**దేవనకొండ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని పల్లెదొడ్డి సర్పంచ్ రంగస్వామి,పల్లెదొడ్డి సచివాలయ కన్వీనర్ లక్ష్మీనారాయణల ఆద్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో సంక్షేమం గురించి వివరిస్తూ మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటివద్ద అతికించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజు,గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని రూరల్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** సెలవు రోజుల్లో క్లాసులు నిర్వహిస్తున్న కార్పొరేట్,ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. శనివారం డివైఎఫ్ఐ ఆద్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో విలేకర్లతో ఉదయ్ మాట్లాడుతూ ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలు సెలవు దినంలో తరగతులు నిర్వహించి చదువు పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా నడుపుతున్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ డివిజన్ ఉపాధ్యక్షుడు చిరు,సుమంత్,అరవింద్,కృష్ణ,మురళి,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులు మే3 లోపు రైతుభరోసాకు నమోదు చేసుకోండి

**వెల్దుర్తి,ఏప్రిల్29,ప్రభాతవార్త :** అర్హులైన రైతులు మే3 లోపు రైతుభరోసా పథకానికి నమోదు చేసుకోండని మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష తెలిపారు.మండలంలోని రత్నాపల్లి,నర్సాపురం,లక్ష్మీనగరం గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈనాం భూములు,దేవాదాయభూములు,అగ్రిమెంట్ల,అటవీభూముల ద్వార పంటలు సాగుచేస్తున్నట్లయితే అటువంటి రైతులు కూడా రైతుభరోసా పథకానికి నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

**పాములపాడు రూరల్,ఏప్రిల్29,ప్రభాతవార్త :** గుండాలనట్టు గ్రామపరిధిలోని అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలు చేయాలని ఏపి వ్యవసాయకార్మికసంఘం నాయకులు డిమయాండు చేశారు.శనివారం గ్రామంలోని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసి గ్రామప్రజలు,ఏపి వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ నాయకులు తమ నిరసనలు తెలియచేశారు.వారు మాట్లాడుతూ ఇళ్ల పట్టాల మంజూరు కొరకు 8నెలల నుంచి అధికారులకు వినతులు అందచేసిన పట్టించుకోవడం లేదని తెలిపారు.ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కొందరు ఖబ్జాదారులు ఆక్రమిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆవుల

## లోకేష్ పాదయాత్ర నూతన శకానికి నాంది

-వెల్లువలా వస్తన్న ప్రజల మద్దతు టిడిపికే

-టిడిపి రాష్ట్ర కార్యదర్శి,



**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లాలో లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వందరోజుల పాదయాత్రలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చుస్తుంటే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని ఏవరు దిన్ని అపలేరని టిడిపి రాష్ట్రకార్యదర్శి నంద్యాల నియోజకవర్గ బిసి నాయకుడు జిల్లెల శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం లోకేష్‌తో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. గత 40 సంవత్సరాల చరిత్రలో పార్టీలో ఉన్నానని అనాటి నుంచి ఈనాటి వరకు లోకేష్‌పాదయాత్రకు వస్తున్న స్పందన అపూర్వం అన్నారు.పాదయాత్రలో ప్రజాధరణ చూసి వైసీపీ నాయకుల గగ్గోలు పెడుతున్నారని పేర్కొన్నారు. ఒకొక్కక్క వైసీపీ నాయకుల చరిత్రను బయటపెట్టి వారి అక్రమాలు, అన్యాయాల దగ్గర సెల్ఫిలు దిగుతూ ప్రజలకు వివరిస్తున్న తీరు అందరిని అకట్టుకుందన్నారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాల్లో కూడ టిడిపి పార్టీ ఘణవిజయం సాధిస్తుందని ఏవరు ఎన్ని అడ్డంకులు చేసినా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం తథ్యమన్నారు. నంద్యాల జిల్లాలో పాదయాత్ర రూట్‌మ్యాప్ ఏర్పాటు చేశామని కర్నూలు నుంచి నందికోట్కూరు, ఆత్మకూరు మీదుగా నంద్యాల చేరుకుంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ సాధించడమే మన ముందున్న లక్ష్యం..

**తుగ్గలి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణ సాధించడమే మన ముందున్న ఏకైక లక్ష్యమని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) జిల్లా కోకన్వీనర్ రాంకొండ వెంకటేష్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా ప్రతి గ్రామంలోని మాదిగ పల్లెల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలన్నారు. మహాజన సోషలిస్టు పార్టీ నిర్మాణాన్ని బలోపేతానికి ప్రతి మాదిగ కార్యకర్త ప్రతి మాదిగ పల్లెను ఉద్యమ ప్రయోగశాలలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నడుం బిగించి పని చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ స్థాపించిన నాటి నుండి అనేక ఉద్యమాలతో అలుపెరుగని పోరాటాలను చేసి అనేక ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఎస్‌సి ఏబిసిడి వర్గీకరణ గురించి రాబోయే కాలంలో ఎంఎస్‌పి పార్టీని చట్టసభలోకి తీసుకెళ్లడానికి మనవంతుగా భాద్యతగా ప్రతి మాదిగ బిడ్డ ఒక సైనికులుగా పని చేయాలన్నారు. పాలక,ప్రతిపక్షాలు ఎస్‌సి ఏబిసిడి వర్గీకరణ పట్ల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టడం జరిగిందని భవిష్యత్తులో వర్గీకరణపై మందకృష్ణ మాదిగ తీసుకున్న ఏ నిర్ణయానికైనా సిద్ధమై ప్రతి ఉద్యమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

:- పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి

:- మాజీ ఎంపిపి నాగరత్నమ్మ

**పత్తికొండ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** పట్టణంలోని 2వ వార్డు బండిగిరి నందు సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ కొమ్ము దీపిక,మాజీ ఎంపిపి నాగరత్నమ్మలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలాయి పనులు నీళ్ల ట్యాంకర్లు పనులు మొదలయ్యాయని 90శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన పనులు కూడా పూర్తి చేసి ప్రతి వీధి నందు ఏ సమస్యలు లేకుండ చూస్తామన్నారు. అలాగే ఇప్పటికే ఎన్నో కష్టానష్టాలకోర్చి రోడ్డు సైడ్ కాలువలు వేయిస్తున్నప్పటికీ నిధులు పూర్తిగా విడుదల కాకపోవడంతో సతమతమవుతున్నామన్నారు. వెంటనే గ్రామ పంచాయతీలకు పెండింగ్ నిధులను విడుదల చేయాలన్నారు. బండిగిరి 2వ వార్డు మెంబర్ బండి మస్తాన్,1వ వార్డు మెంబర్ బండమీద సురేంద్రలు సిసిరోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము నెట్టికల్లు,వార్డు మెంబర్లు, పాలబాష,షేక్షావలి,రంగన్న,లింగన్న,సుంకన్న,వార్డు పెద్దలు, నబీసా, ఎరుకల లింగన్న,ఖాన్,పీర్సా,వడ్డే వెంకటేశ్వర్లు, ఖాజా,ఇస్మాయిల్ తదితరులున్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుదాం..

**హొళగుంద,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుదామని సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పెద్దహ్యాట మారెప్ప,రంగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగలు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎల్లార్తి,పెద్దహ్యాట,బిజి హళ్లి, చిన్నహ్యాట గ్రామాల్లో సిపిఐ రాజకీయ ప్రచార భేరి కార్యక్రమ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధివీధిన ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశామన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలను పెంచేసి ప్రజలపై ఎనలేని భారం మోపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ గురించి ఆలోచించే పరిస్థితి లేదని రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కేంద్రానికి ఎదురు చెప్పలేక రాష్ట్ర భవిష్యత్తును కేంద్రం ముందు తాకట్టు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సలాంసాబ్,రైతుసంఘం నాయకుడు మౌలాసాబ్,సిపిఐ కార్యకర్తలు ఇనాహిత్,వెంకన్న,నూరుల్లాభాష,మస్తాన్, అశోక్,యూసుఫ్ తదితరులున్నారు.

## మతోన్మాద శక్తులను తరిమికొట్టాలి

కోడుమూరు,ఏప్రిల్ 29, ప్రభాతవార్త ః దేశంలో మతోన్మాద శక్తులను ప్రేరిపిస్తున్న బిజెపిని తరిమి కొట్టాలని జిల్లా సిపిఐ కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. శనివారం సా యంత్రం స్థానిక పాతబస్టాండు ఆవరణంలో జరిగన ప్రచారభేరి బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధాలను ఎండగట్టుతూ వామపక్షాలు నిర్వహించిన ప్రచారభేరి కార్యక్రమాల ద్వారా జనజాగృతం చేసేందుకు పర్యటనలు చేశామన్నారు. దేశంలో బిజెపి,రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాలను మరిచాయన్నారు. ఆ ప్రభుత్వాల పాలన వల్ల నేడు దేశంలో అన్ని రంగాలల్లో అభివృద్ధికి కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని ఆర్థికభారాన్ని మోపిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాలను తరమాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు బి.రాజు,బి.క్రిష్ణ, గఫూర్‌మియ్యా, రాజు,బి.పి వీరన్న,రాముడు తదితరులు పాల్గొన్నారు.

